# స్వర్ణగిరిలో సుదర్శన నరసింహ హవనం



భువనగిరి, మేజర్‌న్యూస్ : స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవ నంను ఘనంగా నిర్వహించారు. సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, 33 కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గో పృష్ట దర్శనాన్ని నిర్వహించినారు. అనంతరం ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేలతాల మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 31, మార్చి 2025 పేజీలు - 8


# సన్నాలను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

## - ప్రతిపక్షాల పై ఘాటుగా విమర్శించిన సిఎం - ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్నింటికీ గత బడ్జెట్లోనే 24 వేల కోట్లు

## - రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

పేదవాడు పండుగనాడు మాత్రమే తెల్ల బువ్వ తినడం కాకుండా ప్రతిరోజు తెల్లబువ్వ తినాలన్న ఉద్దేశంతో అత్యంత ప్రతిష్టాత్మకమైన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం అయన తెలుగు నూతన సంవత్సరం విశ్వావసు నామ ఉగాది సందర్భంగా సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్‌లో ప్రతిష్టాత్మక సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. శ్రీమంతులు తినే సన్న బియ్యం తండాలు, గుడిసెలు, బలహీన వర్గాల ప్రజలందరూ తినాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రారంభించామని పథకం ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారు. ముందుగా ఆయన రాష్ట్ర ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పేదవారు పండుగనాడు మాత్రమే సన్న బియ్యం అన్నం తినే పరిస్థితి రాష్ట్రంలో ఉందని, అలాంటిది తమ ప్రభుత్వం హాయంలో కోట్లు విజయ భాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 1.90 /-పైసలకే సన్న బియ్యం పథకం పెట్టినప్పటికీ అది అమలు కాలేదని, అనంతరం తెలుగు దేశం ప్రభుత్వంలో రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చారని, కాలక్రమమైన అది కొనసాగుతూ వస్తూ ఇప్పుడు పేదవారికి 6 కిలోల దొడ్డు బియ్యాన్ని ఇవ్వడం జరుగుతున్నదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల మందికి బియ్యం ఇస్తే తిరిగి అదే బియ్యాన్ని రైస్ మిల్లర్లకే 10 రూపాయల కిలో చొప్పున అమ్మడం వల్ల దొడ్డు బియ్యం దలారుల పాలై 10,000 కోట్ల రూపాయలు వారి చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితులను రూపుమాపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించి రాష్ట్ర మంత్రివర్గంతో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. హుజూర్నగర్, కోదాడలో అత్యధికంగా రైస్ మిల్లులు ఉన్నాయని, ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 లక్షల ఎకరాలలో వరి పండిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం 21 వేల కోట్ల విలువైన వడ్లను రైస్ మిల్లర్లతో తాకట్టు పెట్టడం జరిగిందని చెప్పారు. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టే అని గత ప్రభుత్వం చెప్పిందని అలాంటిది తమ ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనాలని నిర్ణయించామని సన్న వడ్లకు ప్రోత్సాహంలో భాగంగా 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, బోనస్, రుణమాఫీ ఉమ్మడి నల్గొండ జిల్లాకే ఎక్కువగా వచ్చిందని తెలిపారు. సన్న బియ్యం పథకం ఆషామాసి పథకం కాదని, ఎవరు

మిగతా 2లో







# మాసాయిపేటలో ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో ఆదివారం మాజీ సర్పంచ్ బుడిగే గౌతమి నర్సింగరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లింలకు రంజాన్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలను ఉపవాస దీక్షలు చేస్తూ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. హిందూ, ముస్లింలు ఐక్యతతో ముందుకు సాగాలని అన్నారు. మాజీ సర్పంచ్ బుడిగే గౌతమి నర్సింగరావు ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలు అందించడం పట్ల అభినందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా సుమారు 200 మందికి పైగా ముస్లింలకు రంజాన్ కానుకలను చీరలను అందించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, సీనియర్ నాయకులు ఒంటేరు సురేష్ రెడ్డి, ఇమ్మడి రాంరెడ్డి, మాసాయిపేట నాయకులు చొప్పరి మధు, పల్లెపాటి సురేష్, బండి బాలయ్య, కోల రాములు, గిరెడ్డి నరసింహారెడ్డి, గజం అశోక్, సాగర్ల కనకయ్య, ఎండి బురాన్, ఎండి యాకూబ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు

## పిల్లి రామరాజు యాదవ్

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం కొప్పోలు పరిధిలోని బుడ్డా రెడ్డి గూడెం గ్రామంలో ఉగాది పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఎద్దుల పందాల పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిల్లి రామరాజు యాదవ్ బుద్ధారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సింగం నరేష్ పిలుపుమేరకు గ్రామానికి విచ్చేసిన పిల్లి రామరాజు యాదవ్‌కు గ్రామ ప్రజలు నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన రామరాజు యాదవ్ గ్రామ ప్రజలకు ఉగాది పచ్చడి వితరణ చేశారు అనంతరం రిబ్బన్ కట్ చేసి ఎద్దుల పందాలను ప్రారంభించారు రామరాజు యాదవ్ మాట్లాడుతూ ఈ యొక్క ఉగాది ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని పల్లెలన్నీ సస్య శ్యామలంగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బుడ్డారెడ్డి గూడెం గ్రామ యువత మహిళలు తదితరులు పాల్గొన్నారు.



సూర్య


# సిపిఎం కార్యాలయానికి కాంగ్రెస్ ఫ్లెక్సీ

## తీవ్ర ఉద్రిక్తత.... సిపిఎం కార్యకర్తల నిరసన




మోతే, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా మోతే మండలం రావి పహాడ్ గ్రామంలోని సిపిఎం పార్టీ కార్యాలయానికి ఆదివారం హుజూర్‌నగర్‌లో జరుగుతున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ రావి పహాడ్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు సిపిఎం పార్టీ కార్యాలయానికి ఫ్లెక్సీ కట్టారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం కార్యకర్తలు పార్టీ కార్యాలయానికి చేరుకొని నిరసన తెలియజేస్తున్న డివైఎఫ్ఐ మోతే మండల కార్యదర్శి వెలుగు మధు పై కాంగ్రెస్ కార్యకర్త తండు సతీష్ మరికొందరు దాడికి తెగబడ్డారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీని వెంటనే తొలగించాలని సిపిఎం కార్యాలయం ముందు సిపిఎం కార్యకర్తలు నిరసన తెలియజేశారు. దీంతో ఇరుపక్షాల మధ్య తీవ్ర వగ్యవాదం వాదం, తోపులాట జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమ గాని మల్లయ్య, సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి ఎర్రబోయిన మల్సూరు మాట్లాడుతూ సిపిఎం పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడమే కాకుండా ఇదేమిటి అని ప్రశ్నించిన సిపిఎం కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడ్డారని అన్నారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ పోలీసులు అధికార పార్టీకే వత్తాసు పలుకుతున్నారు తప్ప ఘటన జరిగి రెండు మూడు గంటలు అవుతున్న పోలీసులు సంఘటన స్థలానికి రాకుండా అధికార పార్టీకి సహకరిస్తున్నారని అన్నారు.

**సిపిఎం కార్యకర్తలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం....**
**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ మట్టిపల్లి సైదులు**

మోతే మండలం రావిపాడు గ్రామంలోని సిపిఎం కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ఇదేమిటి అని ప్రశ్నించిన సిపిఎం పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడడం దుర్మార్గమైన చర్యాని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మోతే మండలంలో అరాచక శక్తులు పెట్రేగి పోతున్నాయని సిపిఎం పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. దాడులు సిపిఎం పార్టీ కార్యకర్తలకు కొత్త కాదని అన్నారు. తక్షణమే సిపిఎం పార్టీ కార్యాలయం పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ని తీసివేయాలని సిపిఎం పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాన్ని చేస్తామని హెచ్చరించారు.

# సన్నాలను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

*(మొదటిపేజీ తరువాయి)*

వచ్చినా ఈ పథకాన్ని రద్దు చేయలేరని, ఏసీఎం అయినా మార్చలేరని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గడచిన పదేళ్లలో పక్కకు పెట్టిన ఎస్ఎల్బీసీ టన్నెల్‌ను తిరిగి చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వ హయాంలో పడావు పెట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్నింటికీ గత బడ్జెట్లోనే 24 వేల కోట్లు కేటాయించి చేపట్టామన్నారు .లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కడితే మూడేళ్లలో కూలిపోయినప్పటికీ తాము వెనకంజ వేయకుండా రాష్ట్రంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల ద్వారా ఈ సంవత్సరం కోటి 56 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం పండించామన్నారు. మూడు కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం ఇవ్వనున్నామని ,ఎన్ని వేల కోట్లయినా ఖర్చు చేసైనా ఈ పథకాన్ని అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రైతుబంధు నిధులు 7625 కోట్లు తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే చెల్లించామని, ప్రతి సంవత్సరం రైతు భరోసా కింద 20 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. హుజూర్‌నగర్‌కు వ్యవసాయ కళాశాల, మిర్యాలగూడ, దేవరకొండలకు 200 కోట్ల చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, కోదాడకు ఏటీసీ కేంద్రాలను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పథకం అద్భుత పథకమని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల వారు, రైతు కూలీలు, మహిళలు, బీసీలు, దళితులకు ఆహారం పెట్టే మంచి పథకమని, ఇది నిజమైన ఆహార భద్రత పథకం అని అన్నారు. భారతదేశం తెలంగాణ వైపు చూసేలా ఈ పథకాన్ని అమలు చేస్తామని, ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం ఉచితంగా అమలు చేయడం లేదని అన్నారు. 90 లక్షల రేషన్ కార్డులలోని రెండు కోట్ల 80 లక్షల మంది లబ్ధిదారులకు 6 కేజీల చొప్పున సన్న బియ్యం ఇస్తున్న పథకమని చెప్పారు. ఇప్పుడు దొడ్డు బియ్యం పై పిడిఎఫ్ ద్వారా, 10065 కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రయోజనం లేదని, ప్రభుత్వం 40 రూపాయల కిలో కొని ఇచ్చినప్పటికీ లబ్ధిదారులు ఆ బియ్యాన్ని తినకుండా కిలో ఐదు, పది రూపాయలకు అమ్ముకుంటున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం చొరవతో ఉగాది నుండే రాష్ట్రవ్యాప్తంగా 80 నుండి 84 శాతం మంది ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వనుందని, తెల్ల కార్డు స్థానంలో బిపిఎల్ వారికి మూడు రంగుల కార్డులు ఇస్తామని, గులాబీ కార్డు బదులుగా ఆకుపచ్చ కార్డు ఇవ్వనన్నామని తెలిపారు. సన్న బియ్యం పథకం హుజూర్‌నగర్‌లో ప్రారంభించడం చారిత్రక ఘట్టమని, ఇదొక విప్లవాత్మక మార్పు అని ఆయన కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని పథకం సన్న బియ్యం పతకమని అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సన్న బియ్యం పథకాన్ని పదిమంది లబ్ధిదారులు ధరావత్ బుజ్జి, మాలోతు రంగా, కర్ల రాధా, షేక్ రెహమాన్, షేక్ కరీమా, కర్పూరపు లక్ష్మి , గురువమ్మ, సుశీల, వెంకట పుష్పలకు అందజేశారు. అంతేకాక 26 కోట్ల 10 లక్షల రూపాయల విలువచేసే చెక్కును 12712 స్వయం సహాయ మహిళా సంఘాల సభ్యులకు రాయితీ వడ్డీ రుణాల కింద పంపిణీ చేశారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా, సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,దుదిల్ల శ్రీధర్ బాబు, సీతక్క, ఎంపీలు కుందూరు రఘువీర్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలరావు, వేం నరేందర్ రెడ్డి,ఎం పి అద్దంకి దయాకర్, శాసనసభ్యులు నల్లమాడ పద్మావతి, బత్తుల లక్ష్మారెడ్డి, బీర్ల ఐలయ్య, మందుల శామ్యూల్, వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పర్యటకశాఖ కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, శాసనసభ్యులు బాలు నాయక్, శ్రీహరి, రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సెక్రటరీ డిఎస్ చౌహన్ ,రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్, విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తదితరులు హాజరయ్యారు.

# పేదల ఆహారభద్రతకు ప్రభుత్వం పెద్ద పీట

**- 85 శాతం పేదలకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ**

**- దొడ్డు బియ్యం పంపిణీతో సంకల్పం నేరవేర లేదు**

**- దొడ్డు బియ్యం పంపిణీ పై 10,665 కోట్లు ఖర్చు పెట్టినా ఫలితం శూన్యం**

**- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : అణగారిన, బడుగు, బలహీన వర్గాల దళిత, గిరిజన, బి.సి మైనారిటీ ప్రజలకు ఆహార భద్రత కల్పించాలి అన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులో భాగంగానే రాష్ట్రంలోని 85 శాతానికి పై చిలుకు నిరుపేదలందరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. యావత్ భారత దేశంలో నే ఈ తరహా ప్రయోగం చేపట్టడం తెలంగాణా రాష్ట్రంలోనే మొట్ట మొదలని ఆయన తేల్చిచెప్పారు. ఉగాది పర్వదినం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సాయంత్రం సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ లో ప్రారంభించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభాపతి ప్రసాద్ రావు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీదర్ బాబు,అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు



ఉత్తమ్ పద్మావతీలతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పౌర సరఫరాలశాఖా కార్యదర్శి డి.ఎస్.చౌహన్ పలువురు శాసనసభ్యులు, లోకసభ సభ్యులు, శాసనమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో 10,665 కోట్లు ఖర్చు పెట్టి దొడ్డు బియ్యం పంపిణీ చేసినా సంకల్పం నెరవేరలేదన్నారు. పైగా దొడ్డు బియ్యం దారి తప్పి కోళ్ల ఫారాలకు, బీర్ల కంపెనీలకు చేరాయన్నారు. బి.ఆర్.ఎస్ పాలకులు ఎటువంటి మార్పుకు ప్రయత్నం చేయలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పరిస్థితిని లోతుగా అధ్యయనం చేసిన మీదట దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలన్న విప్లవాత్మకమైన మార్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. తెల్ల రేషన్ కార్డుల మంజూరీ విషయంలో కుడా బి.ఆర్.ఎస్ పాలకులు ఉదాసీనంగా వ్యహరించారని ఆయన విమర్శించారు. కేవలం ఉప ఎన్నికల సమయంలో మాత్రమే బి.ఆర్.ఎస్ పాలకులకు తెల్ల రేషన్ కార్డులు గుర్తుకు వచ్చేవన్నారు. దీనిని గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుల మంజూరికి నిర్ణయం తీసుకుందన్నారు. తద్వారా 30 లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రస్తుతం ఉన్న గణాంకాల ప్రకారం 2.85 లక్షల మంది లబ్ధిదారులు ఉండగా ప్రస్తుతం వచ్చిన దరఖాస్తుల ప్రకారం ఆ సంఖ్య 3.10 కోట్లకు చేరనుందన్నారు. ఉచితంగా సన్నబియ్యం పంపిణీతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన ఘట్టంతో రాష్ట్ర వ్యాప్తంగా 85 శాతం అంటే 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రయోజ నం చేకూరనుందన్నారు. అటువంటి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఇక్కడి నుండి ప్రారంభించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని ఆయన అభివర్ణించారు. హుజుర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీకి కంచు కోటలని అందుకు ఇక్కడి కాంగ్రెస్ కార్యకర్తలు చిందించిన స్వేదం,వారి త్యాగాల ఫలితమేనన్నారు. అందుకే లోకసభ ఎన్నికలలో ఒకే ఒక నియోజకవర్గం నుండి లక్ష ఓట్ల మెజారిటీ దాటించి దేశ చరిత్రలోనే రికార్డు సృష్టించిన చరిత్ర వెనుక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమ ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

ఉగాది పర్వదినం రోజున చౌకధరల దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్లో భారీ బహిరంగ సభ హజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహా దారు వేం నరేందర్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల సాధనకై మాజీ సర్పంచ్‌ల పోస్టుకార్డు ఉద్యమం

**★స్థానిక నేతలతో కలిసి ఉద్యమాన్ని ప్రారంభించిన సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.ఎన్.రెడ్డి**



కడ్తాల్, మేజర్‌న్యూస్: తెలంగాణ వ్యాప్తంగా గత ఐదేండ్లలో గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేశంలోనే తెలంగాణ పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన సర్పంచ్‌లు తమకు రావాల్సిన బకాయి బిల్లుల కొరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమాలు సాగించాల్సిన దుర్భరస్థితి నెలకొన్నట్లు కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో సర్పంచులు చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా 16 నెలలుగా తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని ఆయన విమర్శించారు. మాజీ సర్పంచ్‌లకు ప్రభుత్వం నుండి రావాల్సిన పెండింగ్ బిల్లుల సాధనకు రాష్ట్ర స్థాయిలో పోస్టు కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు కడ్తాల్ మండల కేంద్రంలో స్థానిక నాయకులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులతో కలిసి ఆయన ముఖ్యమంత్రికి పెండింగ్ బిల్లులు చెల్లించాలని పోస్టు కార్డులు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయంగా తమకు రావాల్సిన బిల్లుల కొరకు అనేక నిరసనలు, ఉద్యమాలు చేసినా ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, తమ గోడును పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ అప్పటి సర్పంచ్‌లు, ప్రస్తుత మాజీ సర్పంచుల పెండింగు బిల్లులు చెల్లించాలని శాంతియుతంగా పోస్టుకార్డు ఉద్యమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. శాంతి యుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను ప్రభుత్వం పోలీసు వారిచే అణిచివేయడం తగదన్నారు. అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వం సర్పంచుల పెండింగు బిల్లులు ఎందుకు విడుదల చేయడంలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్య వైఖరి వీడి మాజీ సర్పంచుల పెండింగు బిల్లులు వెంటనే విడుదల చేయాలని లక్ష్మినర్సింహ్మారెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా, మక్తమాధారం మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచన సాయిలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు తులసిరామ్ నాయక్, నక్కపోతు యాదయ్య, భాగ్యమ్మ జంగయ్య, లోక్యా నాయక్, హరిచంద్ నాయక్ మాజీ ఎంపిటిసిలు మంజులా చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచులు రామకృష్ణ, వినోద్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు జోగు వీరయ్య, మంగలపల్లి నర్సింహ్మా, గోపాల్ గౌడ్, గురిగళ్ల రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 7న జర్నలిస్టుల క్రికెట్ పోటీలు

## క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి : ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్) విధి నిర్వహణలో ఎప్పుడూ బిజీగా ఉండే జర్నలిస్టులు సరదాగా ఆటగాళ్ల అవతారమెత్తాడం
అభినందించదగ్గ విషయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 7 న శివరాంపల్లిలోని విజయ ఆనంద్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు సంబంధించిన లోగోను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సమాజ సేవలో నిరంతరం తీవ్ర ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు క్రీడా పోటీలు నిర్వహించుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. పని ఒత్తిడి నుంచి కాస్త ఉపశమనం పొందేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. జర్నలిస్టులుప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జర్నలిస్టులు సమాజానికి రెండు కళ్లులాంటివారన్నారు. వారు బాగుంటే సమాజం మరింతగా బాగుటుందని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాయామం లేక చాలామంది పనుల్లో బిజీ అవుతున్నారని, శారీరక శ్రమ కోసం తప్పనిసరిగా ఆటలు ఆడాలని చెప్పారు. జర్నలిస్టులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. నిత్యం జర్నలిస్టులు తమ ఉద్యోగ బాధ్యతల్లో నిమగ్నమై ఉన్న వారికి ఈ క్రీడా పోటీలు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రికెట్ పోటీలు పూర్తి స్థాయిలో విజయవంతం కావాలని కోరారు. క్రికెట్ పోటీలో పాల్గొనే జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



తరహా క్రికెట్ పోటీల వల్ల జర్నలిస్టులు అందరూ ఒకే వేదికపై కలుసుకోవడానికి అవకాశం కలుగుతుందని, ఐక్యతకు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు అంజయ్య గుప్తా అప్పారెడ్డిగూడెం భీమయ్య మేకల దామోదర్ రెడ్డి ఎ.పి.చారి బాలసుబ్రహ్మణ్యం మెక్కొండ ప్రేమ్ రాజ్ వర్కాల చందు బుడిగెళ్ళ బాబురావు కొరని మహేష్ శివ చరణ్ గద్దె యాదగిరి శ్రీకాంత్ అనిల్ సందీప్ కపూర్ ప్రశాంత్ రెడ్డి పవన్ భారతి గౌస్ గోంగూర శ్రీనివాస్ పెండెం రవీందర్ వినోద్ కోట సాయి సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, : రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రైతు సేవ సహకార సంఘంలో డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య ఆధ్వర్యంలో 52వ మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రంగారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రైతు సేవ సహకార సంఘాలు ఎంతగానో కృషి చేస్తున్నాయని అన్నారు. వ్యవసాయరంగంలో రైతులకు అవసరమయ్యే యంత్రాలను సహకార సంఘాలు రైతులకు సబ్సిడీలో అందజేస్తుందని అన్నారు. సహకార సంఘంలో రుణాలు, గోల్డ్ లోన్ తీసుకున్నవారు సకాలంలో చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, చాపల యాదగిరి, కొండ్రు స్వప్న శ్రీనివాస్, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, భార్గవి, సత్యనారాయణ రెడ్డి, నర్సింగ్ రావు, సంఘం సెక్రటరీ వై. రాందాస్, కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, నాయకులు కోశికె ఐలయ్య, కందాల బలదేవరెడ్డి, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, ఎలిమినేటి నరసింహారెడ్డి, రైతులు, సహకార బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా ప్రతినిధులకు ఉగాది శుభాకాంక్షలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఉగాది పండుగను పురస్కరించు కొని ప్రజాప్రతినిధులు పండుగ శుభాకాంక్షలు తెలువుతున్నారు. ఆదివారం రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ని, మల్కాజిగిరి కంటెస్టెంట్ ఎంపీ సభ్యురాలు సునీత మహేందర్ రెడ్డిని గడ్డి అన్నారం ఏఎంసి డైరెక్టర్ పన్యాల జయపాల్ రెడ్డి కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



ఉగాది పర్వదినాన పురస్కరించుకుని కేపిహెచ్బి డివిజన్ 3 వ ఫేస్ లోని బ్రహ్మంగారి దేవాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ రావు లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. కార్యక్రమంలో నాయకులు పాతూరు గోపి, రాజేష్ రాయి తదితరులు పాల్గొన్నారు..



ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ వాసవి యువజన సేవా సంఘు ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమం లో భాగంగా యూసుఫ్ గూడ బీజేపీ నాయకులు డి.లక్ష్మణ్ రెడ్డి ని సన్మానించి, పంచాంగం అందజేసిన సంఘం ప్రతినిధులు వుట్టా రామకృష్ణ, సూర్యారావు, ఎస్.శ్రీనివాస్ రావు, పి.శ్రీనివాస్ రావు, చందు, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఉన్న భూములను టీజీఐఐసీకి అప్పగింత

## కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ఫార్మాసిటీకోసం రైతుల నుండి సేకరించిన 14 వేల ఎకరాలలో భూములలో పారదర్శకంగా ఉన్న భూములను తెలంగాణ పారిశ్రామిక మౌళిక సదుపాయాల కల్పనా సంస్థకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పోలీసు,రెవెన్యూ అధికారుల సమావేశంలో మాట్లాడుతూ...ఫార్మాసిటీ కోసం రైతుల నుండి సేకరించిన భూములు రైతులకు పూర్తి స్థాయి పరిహారం చెల్లించిన భూములను టీజీఐఐసీకి అప్పగించడంతో పాటు, ఆయా భూములలో కంచె(పెన్సింగ్)ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దీని ప్రభుత్వం పరిశ్రమలు స్థాపించడానికి వచ్చే పారిశ్రామిక వేత్తలకు భూములు కేటాయించడం సులభతరం అవుతుందని, పరిశ్రమల స్థాపన ప్రక్రియ వేగవంతం కానుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, ఏసీపీలు, తాహసీల్దార్‌లు, నయాబ్ తహసీల్దార్‌లు, ఆర్ఐలు, అధికారులు పాల్గొన్నారు.

# రూ. 9లక్షల 8500లు పలికిన కడ్తాల్ తై బజార్ వేలం

**★వేలంలో తై బజార్‌ను దక్కించుకున్న గురిగల్ల రాంచంద్రయ్యను సత్కరించిన అధికారులు**

కడ్తాల్, మేజర్‌న్యూస్ : కడ్తాల్ గ్రామపంచాయతి కార్యాలయంలో శుక్రవారం తైబజార్ వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఘనంగా ఉగాది పండుగ వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యానాయక్ ఉగాది పండుగ సందర్భంగా తమ సొంత గ్రామమైన ప్రశాంతపూరి తండాలో కులదైవమైన శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ బోగ్ బండారొ కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్, మెరమయాడి గుడి నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా బీల్యా నాయక్ మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో అందరు అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కేతావత్. కిషన్ నాయక్, జగన్ నాయక్, శ్రీను, చంద్రు నాయక్,సేవ్య,హచ్య,నర్సింగ్,లాలు, గోవర్దన్, దేవా, లక్ష్మణ్, జైపాల్ నాయక్, మెగ్య, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** శ్రీ మహాలక్ష్మి చలివేంద్రం కొడాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు



సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉగాది పచ్చడను ప్రజలకు పంపిణీ చేశారు. కొన్ని సంవత్సరాల నుండి మహాలక్ష్మి చలివేంద్రం బాటసారిలకు, వాహనదారులకు త్రాగు నీటిని అందుబాటులో ఉంచుతుంది. మర్రిగూడ మండల కేంద్రంలో చెరుకు శ్రీరామ గౌడ్ ఉగాది పచ్చడను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎంజీ కన్వెన్షన్ హాల్ అధినేత లింగం గౌడ్, గ్యార యాదగిరి, పగడాల రఘు, పిట్టల పాండు, వంపు యాదయ్య, ఆమంచ హరీష్, జంగయ్య, యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**భువనగిరి :** భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో శ్రీ విశ్వ వసు నూతన సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ చైర్మన్ శ్రీ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది వేడుకలను ప్రారంభించి పంచాంగ శ్రవణం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సంవత్సర పంచాంగం మరియు ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్‌లు బర్రె జహంగీర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పిసిసి సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్ ఆలయ ధర్మకర్తలు సోమ రవీందర్ రెడ్డి, కాలియా స్వాతి, నాగరాజు పట్టణ పుర ప్రముఖులు దేవరకొండ నరసింహ చారి, వడిచెర్ల కృష్ణ యాదవ్, కోళ్ల దుర్గాభవాని గంగాధర్, సాబన్కార్ వెంకటేశ్, నాగిల్లి శ్రీనివాస్ రెడ్డి, నాకోటి నాగరాజు, చిన్నదారి బలరాం, దర్గా ఇదేందర్, కురాన్, పరమేష్, కరిపే నరేష్, తదితరులు పాల్గొన్నారు.



**రత్నపురం బలరామ్ జిల్లా కార్యాలయంలో :** భారతీయ జనతా పార్టీ పట్టణ



అధ్యక్షులు రత్నపురం బలరామ్ జిల్లా కార్యాలయంలో " శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవం" ప్రధాని నరేంద్ర మోడీ మన్‌కి బాత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ జిల్లా రథసారధి ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు విశ్వావసు నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు అని ప్రపంచంలో అన్ని దేశాలు క్యాలెండర్ మార్పు చెందుతూ నూతన సంవత్సరం జరుపుకుంటారని, కానీ భారతీయులు భారతదేశ ప్రజలకు ప్రకృతిలో మార్పు చెందుతూ వచ్చే పండుగ ఉగాది అని, ఉగాది ఉత్సవంతోనే హిందువులకు నూతన సంవత్సరం ప్రారంభం అవుతుందని కేంద్రంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు దేశ ప్రజల కోసం తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజలు సురక్షితంగా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు సీనియర్ నాయకులు నర్ల నర్సింగరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ, చందా మహేందర్ గుప్తా, ఆకవరం వైజయంతి, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, దుర్గాపతి లక్ష్మీనారాయణ' పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి,కోళ్ల సుధాకర్, మంగు నరసింహారావు, బట్టు క్రాంతి, ఉషా కిరణ్, కొల్లిచెలిమ మల్లికార్జున్, పెంటపోయిన నాగరాజు, రావుల సంతు పోతంశెట్టి భరత్, వాస నర్సింగ్, నాగు వినోద్ సైదులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని



ప్రజలు ఉగాది (తెలుగు సంవత్సరాది) పండుగ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు వేకువజామున మేల్కొని బ్రహ్మ ముహూర్తములో స్నానాలను ఆచరించి పూజలు నిర్వహించిన అనంతరం ఉగాదికి ప్రత్యేకత కలిగిన షడ్రుచులతో కూడిన పచ్చడిని తయారుచేసి భగవంతుడికి నైవేద్యంగా సమర్పించిన అనంతరం సేవించారు. తీపి,చేదు,వగరు, పులుపు, కారం, ఉప్పుల మేలవింపుతో తయారుచేసిన ఉగాది పచ్చడిలాగే మన జీవితంలో కూడా కష్టసుఖాలు, ఆనంద దుఃఖాలు వస్తూ వెళుతూ ఉంటాయని కష్టసుఖాలతో కూడిన జీవితమే పచ్చడ పరమార్ధమని ప్రతీక అనంతరం ఆయా గ్రామాలలోని దేవాలయాలలో, పాఠశాలలో, నాలుగు వీధుల కూడలిలో గ్రామ పెద్దలు పురోహితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. సంవత్సర కాలంలో వచ్చే ఆదాయ వ్యయాలు,లాభ నష్టాలు,వర్ష పాతము,ఋతువుల ఆగమనం, పంటల ఫలితాలు వంటి విషయాలను పురోహితులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు,యువజన సంఘాల నాయకులు,భక్తప్రజలు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ విప్



ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్వగృహంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా యాదగిరిగుట్ట ఆలయ అర్చకులచే శ్రీ విశ్వక్సేన ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పంచాంగ శ్రవణాన్ని పఠనం చేసారు. ఈ కార్యక్రమంలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. వీరితో పాటు యాదగిరిగుట్ట మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలుగువారి తొలి పండుగ ప్రతి ఒక్కరు చాలా సంతోషంగా తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు పట్టం కడుతూ జరుపుకునే పండుగ ఉగాది పండుగ అన్నారు. ఈ ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర నలుమూలల సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయని, ప్రముఖ దేవాలయాల్లో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని. ఈ నేపథ్యంలో యాదిగిరిగుట్టలోని తమ స్వగృహంలో కూడా ఆలేరు నియోజకవర్గ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించామని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఈ సంవత్సరం రైతులకు మంచి రోజులు రానున్నాయని ఇటు పకృతి పరంగా, ప్రభుత్వం పరంగా రైతులకు మంచి జరుగుతుందని ఆశించారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా సమృద్ధిగా కురుస్తాయని, ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుంటామని బీర్ల ఐలయ్య తెలిపారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా ఉగాది పండుగ వేడుకలు ఆయా



గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. సాయంత్రం దేవాలయాలలో బ్రాహ్మణులచే పంచాంగ శ్రవణం చేయించారు. ఈ సంవత్సరం జరిగే ఆదయ వ్య, వివిధ రాసుల వారి గురించి తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మాల్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, ఆలయ కమిటీ ధర్మకర్తలు మద్దె కృష్ణ, ఆంజనేయులు, అంగిరేకుల గోపాల్, మాస భాస్కర్, బి.జగన్, దాస్ సర్, ఊరే బాలరాజ్ బండారు సీతారాములు, బండారు పాండు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవి క్లబ్ సభ్యులు, కిరాణా వర్తక సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నాయి.

**హాలియా :** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా నల్గొండ జిల్లా హలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి ఆహ్వానం మేరకు నివాసానికి వచ్చి ఉగాది పచ్చడి ఆరగించి పండగ శుభాకాంక్షలు తెలిపిన నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ అనంతరం ఎమ్మెల్యే కుందూరు జయవీర్ మాట్లాడుతూ ఈ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ నియోజకవర్గ ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపాలని, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని, కుటుంబంలో ఐక్యతను, సమృద్ధిని కురిపించాలని.. మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేసే ఈ పండుగ మనందరిని ఒక తాటిపైకి తీసుకువస్తుందని.. ఈ నూతన సంవత్సరంలో ఆశలు, ఆత్మవిశ్వాసం, అభివృద్ధి నినాదంగా ముందుకు సాగుదామని తెలిపారు. అనంతరం శాసనసభ్యులు కుందూరు జైవీర్ ని శాలువాతో సన్మానించిన నల్గొండ జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌనీ రాజా రమేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం మాజీ అధ్యక్షులు శాగం పెద్దిరెడ్డి గారు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కరెడ్ల నరసింహ, నాయకులు జంపాల అరవింద్ చౌదరి, తోడిందల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



**మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంతో పాటు, మండలంలోని వివిధ గ్రామాలలో విశ్వావసు నామ ఉగాది పర్వదినాన్ని ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వినూ త్నంగా ఎడ్లబండ్లు వివిధ వాహనాలను అలంకరించి ప్రదర్శన నిర్వహిస్తారు. ముత్యాలమ్మ, గ్రామ దేవతలకు బోనాలు సమర్పిస్తారు. కోళ్లు, యాటలను ముత్యా లమ్మ దేవతలకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం పంచాంగ శ్రవణం చేశారు. భక్షాలు, ఉగాది పచ్చడి, పిండివంటలతో ఆనందోత్సవాల నడుమ జరుపుకున్నారు.





# ప్రతిపక్ష నాయకుల అక్రమ అరెస్టు



చిట్యాల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని హుజూర్‌నగర్ పర్యటనలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిట్యాల పట్టణ పోలీసులు ముందస్తుగా బిఆర్ఎస్, సీపీఐఎం నాయకులను అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో సీపీఐఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బిఆర్ఎస్ నాయకులు ఆగు అశోక్, కోనేటి ఎల్లయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసుల అక్రమ అరెస్టుల వల్ల ప్రజా ఉద్యమాలను ఆపలేరు అని అన్నారు.

***గుర్రంపోడ్ :*** ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని



మట్టపల్లిలో మీటింగ్ కార్యక్రమానికి వస్తున్నందున కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదు కాబట్టి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డిని ఎక్కడ అడ్డుకుంటారో అనే భయంతో పోలీసులతో బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం చాలా దుర్మార్గం. ఆదివారం ఉదయం గుర్రంపోడు పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి ముందస్తు అరెస్టుల పేరుతో ఉగాది పండుగ రోజు నిర్బంధించడం చాలా బాధాకరం. మీరు ఎన్ని నిర్బంధాలు చేసినా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పేద ప్రజల పక్షాన మా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పోరాడుతూనే ఉంటారు అని మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మేకల వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, పామనగుండ్ల వెంకన్న, కమల్ల రాములు,సిరాజు, కూనూరు సైదిరెడ్డి, దోటి గణేష్, చంటి, రవీందర్ రెడ్డి, కాసిం, మేడి లింగయ్య, యాదగిరి, ఇటికాల శివ, సంకట గిరి, యాదయ్య, భూషాలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2న ఢిల్లీలో బీసీల పోరు గర్జనను విజయవంతం చేయండి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : బీసీ రిజర్వేషన్లు అమలు కోసం ఏప్రిల్ 2న ఢిల్లీలో నిర్వహించనున్న బీసీల పోరు గర్జనను విజయవంతం చేయండి అని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ బీసీ నాయకులకు పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42 శాతం పెంచుతూ చేసిన చట్టాన్ని పార్లమెంట్ లో ఆమోదించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు ఎవరికి ఇచ్చే బిక్ష కాదని ఇది బీసీల హక్కు అడుకుంటే రాదని పోరాడితేనే వస్తాయని అంబేద్కర్ చెప్పినట్లు తెలిపారు.బీసీల వాటా కోసం న్యాయమైన డిమాండ్ల సాధన కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీపై దండెత్తుతున్నామన్నారు. బీసీల వాటా తేలేంతవరకు బీసీ నాయకులు ఐక్యంగా పోరాటం చేయాలని కోరారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 42 శాతం బిల్లును పార్లమెంట్లో ఆమోదించి బీసీల వాట తేల్చాలన్నారు.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో

# సింగారం గ్రామం సుభిక్షంగా ఉండాలి

**: కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమగోని రమేష్**

**- సింగారంలో ఘనంగా ఉగాది పంచాంగ శ్రావణం, అభిషేకాలు**

**- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు**

మునుగోడు, మేజర్‌న్యూస్ : శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సింగారం గ్రామం సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమగోని రమేష్ అన్నారు. ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా సింగారం గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సకాలంలో వర్షాలు కురవాలని, గ్రామ ప్రజలు పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆంజనేయ స్వామికి అభిషేకాలు నిర్వహించి పంచాంగ శ్రవణం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరుగబోయే కేబినెట్ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఉగాది గ్రామ ప్రజలకు ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, శాంతిని కలగాలని ఆకాంక్షించారు. చిరు నవ్వులతో, కొత్త ఆశయాలతో ముందుకు సాగి, సమృద్ధిగా, సంతోషంగా జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కోడి చంద్రయ్య,ఉప్పునూతల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప జాన్ రెడ్డి,సోమగోని చంద్రమౌళి,సోమగోని శ్రీను,పగిల్ల శ్రీనివాస్ ,సోమగోని రామస్వామి,కట్టా రాంరెడ్డి,కట్ట సుధీర్ రెడ్డి,నకిరీకంటి రాములు, సోమగోని నవీన్, నకిరీకంటి ఆడవయ్య,నకిరికంటి చిన్న ముస్లి,జిల్లా సుఖేందర్, నెరటి నాగేష్,ఉప్పునూతల వెంకటేశ్వర్లు, ఉప్పునూతల జనార్ధన్, నకిరీకంటి సాయి, పాలకురి వంశి,డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.





# ఈ యేడు మంచి శుభ ఫలితాలే

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం శ్రీ విశ్వా వసు నామ సంవత్సర "ఉగాది పర్వదినం" సందర్భంగా శ్రీ స్వామి వారి ఆలయ తూర్పు రాజగోపురం ముందు సాయంత్రం 5-30 నిమిషములకు దేవస్థాన ఆస్థాన సిద్దాంతి శ్రీ సత్యనారాయణ శర్మచే పంచాంగ శ్రవణము కార్యక్రమం నిర్వహించడమైనది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, కార్యనిర్వాహణాధికారి భాస్కర్ రావు, అనువంశిక ధర్మకర్త భాస్కరాయని నరసింహ మూర్తి, ప్రధాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ విశ్వావాసు నామ ఉగాది నూతన సంవత్సరం సందర్భంగా ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు ఉన్నప్పటికీ ఆశాజనకంగా ప్రతి ఒక్కరికి విజయాలు అందిస్తుందని దేవస్థానం పండితులు తెలిపారు. విశ్వావసు నామ ఉగాది సందర్భంగా యాదగిరిగుట్ట దేవస్థానంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం పండితులు పంచాంగ శ్రవణం చేస్తూ వడగాలులు వేడి తీవ్రత ఉన్నప్పటికీ తిరిగి మంచి వర్షాలు పడతాయని వర్షాలు పడే సమయంలో కూడా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు ఉంటాయని తెలిపారు. ఈసారి జలాశయాలు బాగా నిండుతాయని, పంటలు కూడా బాగా పండుతాయి అని అన్నారు. కానీ పంటలకు కొన్ని రకాల చీడపీడలు తప్పవని అన్నారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు పట్టి పీడించినప్పటికీ తిరిగి కోలుకొని వారు వారి



రంగాలలో విజయాలు సాధిస్తారని అన్నారు ఈ రకంగా ఒక్కొక్క కాలంలో ఒక్కోరకంగా ఉన్నప్పటికీ మొత్తంగా ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికి ఆశా జనకంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ఆయా రంగాలలో విజయాలు సాధించే దిశగా ముందుకు సాగుతారని అన్నారు. సంవత్సరం అందరు జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు.

# ముస్లింల పవిత్ర మాసం రంజాన్

## మల్లాపురం మాజీ ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పర్వదినం అని మల్లాపురం మాజీ ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య అన్నారు. ఆదివారం ఆయన మల్లాపురం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు ప్రతి రోజు ఉపవాస దీక్షలు చేస్తూ సాయంత్రం దీక్ష విరమణ చేసే ఈ పవిత్ర రంజాన్ మాసం ఎంతో గొప్పదని అన్నారు. హిందూ ముస్లింల ఐక్యత కు ఈ పండుగ ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. రంజాన్ సందర్భంగా హిందూ, ముస్లింలు కలిసిమెలిసి పండుగను జరుపుకుంటారని అన్నారు. హిందువులు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తూ కుటుంబ సభ్యుల వలే కలిసి ఉంటారని అన్నారు. ఇలాంటి పండుగలు గ్రామాలలో సుఖసంతోషాలతో పాటు మతాల కతీతంగా ప్రతి ఒక్కరిని ఏకం చేస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి పండుగలను పెద్ద ఎత్తున చేసుకోవాలని అన్నారు. హిందూ ముస్లింలు ఐక్యతతో కలిసిమెలిసి ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.



సూర్య
www.suryaa.com
సోమవారం
31 మార్చి 2025

# ఘనంగా సామ రంగారెడ్డి పుట్టిన రోజు వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃభారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ అధ్యక్షులు, ఎల్బీనగర్ నియోజకవర్గం నాయకులు సామ రంగారెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్బీనగర్ లోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, ఎస్ఆర్ఆర్ అభిమానులు సామ రంగారెడ్డికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడుగా బిజెపిని పటిష్టం చేసి నిరంతరం పార్టీ కార్యకర్తలు, కాలనీల వాసులకు అందుబాటులో ఉంటు తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించే సామ రంగారెడ్డి రాబోయే రోజుల్లో మరిన్న ఉన్నత పద వులు అధిరోహించాలని ఈ సందర్భంగా అభిమానులు ఆకాంక్షించారు. పుట్టిన రోజును పురస్కరించుకొని వనస్థలిపురం బిజెపి నాయకులు కొంతం బుచ్చిరెడ్డి, తడకమళ్ల విజయ్‌కుమార్, లక్ష్మన్ తదితరులు సామను శాలువాతో సత్కరించారు.

### రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డికి శ్రీసీతారామచంద్రస్వామివారి తిరు కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రాన్ని అందజేసిన ఆలయ ఈ.ఓ.-అర్చకులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః శ్రీరామ నవమిని పురస్కరించుకుని ప్రతి ఏటా భద్రచలంలోని శ్రీసీతారాముల దేవాలయంలో నిర్వహించే శ్రీసీతారాముల తిరు కళ్యాణ మహోత్సవాలను రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కనిఏరుగనిరీతిలో అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీసీతారాముల కళ్యాణ మహెత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఆదివారం భద్రచలం దేవస్థానంనుంచి ఆలయ కమిటీ ఈ.ఓ.,ఆలయ ప్రధాన అర్చకులు ఆదివారం రవీంధ్ర భారతిలో ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డినికల్సి శ్రీసీతారాముల తిరు కళ్యాణ మహోత్సవ ఆహ్వాన రాజ పత్రాన్ని అందజేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,ఎం.పి .,ఏమ్మెల్యేలు,ఏమ్మెల్సీలు,దేవాదాదయ,భాషా సాంస్కృతిక శాఖ ఉన్నతాధికారులుకల్సి శ్రీసీతారాముల తిరు కళ్యాణ మహోత్సవ వేడుకల కరపత్రాన్ని లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరపున ఈ.ఓ.,ఆలయ ప్రధాన అర్చకులు ముఖ్య అతిథులకు ఆశీర్వదించి,స్వామి వారి పస్రాదాన్ని అందజేశారు.

## రంజాన్' స్ఫూర్తి నిరంతరం కొనసాగాలి: హబీబుద్దీన్, ఉల్ఫత్ నగర్ మజీద్ కమిటీ అధ్యక్షుడు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దైవత్వానికి ప్రతీకైన ప్రేమ, పరోపకారం,మత సామరస్యా నికి చిహ్నామైన 'రంజాన్' స్ఫూర్తి నిరంతరం కొనసాగాలని ఉల్ఫత్ నగర్ మజీద్ కమిటీ అధ్యక్షుడు హబీబుద్దీన్ సూచించారు. ఆది వారం పవిత్ర రంజాన్ ఈదుల్ ఫితర్ సంద ర్భంగా ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...రంజాన్ పండుగ సందర్భంగా ఈద్ ఉల్ ఫితర్ ప్రత్యేక ప్రార్ధనలను ప్రశాంత వాతావరణంలో జరువుకోవాలని ఆయన సూచించారు. తదనంతరం ముస్లింలుఈదుల్ ఫితర్ పర్వదినాన్ని కలిసి మెలిసి ఆహ్లాదకర వాతావరణంలో సంతోషంగా జరువుకోవాలన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ సాటి మానవుడు పట్ల ప్రేమ,దయ తో ఉండాలని, కష్టాలలో ఉన్న వారికి చేత నైనంత సహాయం చేయాలని సూచించా రు. ముఖ్యంగా పేదలను ఆదుకోవడంలోనే నిజమైన మానవత్వం దాగి ఉందన్నారు.

## స్ఫూర్తి నింపిన ఉగాది కవుల గానం



ముషీరాబాద్ / రవీంద్రభారతి మేజర్ న్యూస్ : 33 జిల్లాల నుండి కవులు వసంత కోకిల అంశంపై కవి సమ్మేళ్ళనంలో కవితా గానం చేశారు.డాక్టర్.ఎన్.గోపి నాళ్ళేశ్వరం శంకరం దెంచనాల శ్రీనివాస్ నెల్లుట్ల రమాదేవి ఆశారాజు వజ్జుల శివశంకర్ యాకూబ్ జూపాక సుభద్ర అమ్మంగి వేణుగోపాల్ జూగంటి జగన్నాథం జంబో కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి సిద్ధార్థ పాల్గొన్నారు.వసంతం కవులకు ఇష్టమని కల్చరల్ డైరెక్టర్ మామిడి హరి క్రిష్ణ అన్నారు.కవి మాంత్రికుడు విశ్వాన్ని జయిస్తాడని ఆయన అన్నాడు.నిత్య యవ్వనాన్ని సొంతం చేసుకుంటావాడు కవేనని మామిడి పేర్కొన్నారు.కవిత్వం అనునాదం కావాలని కవిత్వాన్ని కవి వేడుక చేసుకోవాలని అన్నారు ఉగాది అంటే కవుల పండుగ అని డాక్టర్.ఎన్ గోపి అన్నారు.కవి గాంధర్వుడేనని అన్నారు.కోయిల పాటల గువ్వ అని పాటల వువ్వు అని వజ్జుల శివ కుమార్ అన్నారు.నయా వసంతం తప్పక వస్తుందని దెంచనాల అన్నారు.కానీ వచ్చిన వసంతం అడవిని మాయం చేసిందని అయన వాపోయారు.రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని జంబో పేర్కొన్నారు.ప్రతి పల్లె తోక తెగిన బల్లి అని పేర్కొన్నారు.ఋతువు వెంట ఋతువు కాలానికి రంగులు వేస్తూ సాగుతున్నదని ఆశారాజు పేర్కొన్నారు.పండుగ మన స్వప్నాలని నిజం చేయాలని అన్నారు.హంసల హింసల అందాలు వద్దని నిజమైన బతుకమ్మ అందాలు చదువుల అందాలు హింసలులేని కాలాన్ని ఇవ్వాలని మహిళలకు కాలం భరోసా ఇవ్వాలని జూపాక సుభద్ర హంసల కోరారు.నెల్లుట్ల రమాదేవి మాట్లాడుతూ మన అస్తిత్వమే పరిమళం కావాలని అన్నారు.

## ఏప్రిల్ 10 న ఎస్.ఎఫ్.సి కాలనీలో బ్లడ్ డొనేషన్ క్యాంప్

**అడిషనల్ ఎసిపి గాదరి మనోహర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన చేపూరి శంకర్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃమహాత్మా జ్యోతి బా పూలే 198వ జయంతి సందర్భంగా మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 10వ తేదీన బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ తెలిపారు. ఈ మేరకు క్యాంప్‌కు ముఖ్య అతిధిగా హాజరు కావాలని కోరుతు ఆయన అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (సిసిఎస్ ) గాదరి మనోహర్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో చేపూరి శంకర్‌తో పాటు గంగం రాజు ఉన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు




హయత్ నగర్, మేజర్ న్యూస్: నేడు రంజాన్ ను పురస్కరించుకొని హయత్నగర్ సీఐ నాగరాజు గౌడ్ ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ లోని హయత్ బక్షి మసీదు తో పాటు పరిసరాల్లో ఉన్న ఈద్గాలు, మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పండుగను శాంతియుతంగా జరువుకోవాలని కోరారు.

## బహేతి భవన్‌లో జరిగిన ఉగాది పండుగ పంచాంగ శ్రవణం వేడుకల్లో పాల్గొన్న బండారు శ్రీధర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ ః ఉగాది పండుగ శ్రీవిశ్వ వసు నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం అఫ్జల్‌గంజ్ రాజధానిలోని బహేతి భవన్‌లో శ్రీరామ నవమి ఉత్సవ సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉగాది పండుగ పంచాంగ శ్రవణం కార్యక్రమంలో డా. భగవంత్‌రావు,మాజీ కార్పొరేటర్ మెట్టు వైకుంఠం,నారాయణ,సంఘ సేవకులు బండారు శ్రీధర్ పాల్గొన్నారు.

## నేడు పనిచేయనున్న ప్రభుత్వ రిజిస్ట్రేషన్ శాఖ సబ్ రిజిస్ట్రార్-డి.ఆర్. కార్యాలయాలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃప్రభుత్వ అనుమతిలేని/అన్ ఆథొరైజ్డ్ లే ఆవుట్లలో ప్లాట్లు కొనుగోలుచేసి,ప్రి-రిజిస్ట్రేషన్‌కింద ఎల్.ఆర్.ఎస్.-2020లో రూ.1000లు ప్రభుత్వానికి చెల్లించిన ప్లాట్ల యాజమానులకు సంబంధించిన ప్లాట్లను నూతన ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్లాట్లను రెగ్యూలరైజ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి,31వ తేదివరకు చివరి గడువును ప్రకటించడంతో,ఈనెల 31వ తేదిన రంజాన్ పండుగను ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినప్పటికి,ప్లాట్ల యాజమానుల సౌకర్యార్థం సోమవారం రోజున రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకు సంబంధించిన సబ్ రిజిస్ట్రార్,డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయాలన్ని తెరిచి ఉంచబడుతుందని రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ తరపున జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ప్లాట్ల యాజమానులు ఎల్.ఆర్.ఎస్. రిబేట్ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని,తగిన లబ్దిని పొందాలని ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రత్యేకంగా జారీ చేసిన ప్రకటనలో తెలిపారు.



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం ఈస్ట్ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని మల్కాజిగిరి మసీదులో ముస్లిం లకు పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందునిచ్చారు.ఈ కార్యక్ర మానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు ముఖ్య అతిథిగా హాజరై ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింలకు పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా మడుతూ...మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, ఉమేష్ సింగ్, సత్యమూర్తి, సత్యనారాయణ, సంపత్ రావు, హైమద్, ఫరీద్, ఎండి అలీ, సయ్యద్ మబ్బు, గఫూర్, సయ్యద్ అక్తర్, రాందాస్ సంతోష్, సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, రత్నభూషణ్ రావు, కిషోర్, నరసిం హారెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు



## టీడీపీలోనే అన్ని వర్గాలకు ప్రాధాన్యత : చింతల నరేష్ ముదిరాజ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం అనే నినాదంతో తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఏర్పడిన పార్టీ తెలుగుదేశం అని, టీడీపీ ఆవిర్భావంతోనే బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరిగిందని తెలుగు యువత తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల నరేష్ ముదిరాజ్ అన్నారు. సామా జిక న్యాయాన్ని పాటిస్తూ అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించినది టీడీపీ మాత్రమే అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గౌతంనగర్ డివిజన్ లో ఆయన టీడీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా నరేష్ ముదిరాజ్ తెలుగుదేశం పార్టీ నాయకులకు, రాష్ట్ర తెలుగు యువత నాయకులకు టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యంగా మల్కాజిగిరి నియోజ కవర్గం గౌతంనగర్ డివిజన్ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు అందచేశారు. పవిత్ర రంజాన్ వురస్కరించుకుని ముస్లిం సోదరు లకు 'రంజాన్ ముబారక్' తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...నాడు ఎన్టీఆర్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఓ సంచలనం, పార్టీ స్థాపించిన 9 నెలలోనే అధికారంలోకి రావడం మరొక సంచలనమన్నారు.ఎన్టీఆర్ నాయకత్వంలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతే బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల కు రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత పెరిగింద న్నారు. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పేదల సంక్షేమానికి పెద్ద పీట వేశారని చెప్పా రు. ముఖ్యంగా పేద ప్రజలకు రూ 2 లకే కిలో బియ్యం అందించి సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. దేశ రాజకీయలలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ మే ఒక చరిత్ర అన్నారు. ఇది కేవలం అధికారం కోసం వుట్టిన పార్టీ కాదని, తెలుగు నాట అతి పెద్ద సామాజిక విప్లవానికి టీడీపీ నాందిగా నిలిచిందని తెలిపారు. తెలుగు జాతి ఔన్నత్యానికి ఎన్టీఆర్ వెలుగును ప్రసా దిస్తే, ఆయన ఆశయాలను ప్రస్తుత టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తు న్నారని చెప్పారు. టీడీపీ హయంలో ఈ వెలుగును నారా లోకేష్ విశ్వవ్యాప్తం చేస్తూ మరింత వన్నెతెస్తున్నారని తెలిపారు. 43 ఏళ్లుగా అన్న ఎన్టీఆర్ ఆశయాలను తన భుజస్కంధాలపై మోస్తూ చంద్రబాబు నాయు డు టీడీపీని మరింత అభివృద్ధి చేస్తున్నార న్నారు. వెనుకబడిన వర్గాలు, ముఖ్యంగా మహిళలకు, యువతకు అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీయే అన్నారు. తన ప్రాణం ఉన్నంత వరకు ఎన్టీఆర్, చంద్రబాబు ఆశయాల సాధన కోసం యువనేత నారా లోకేశ్ బాబు మార్గదర్శకత్వంలో నడుస్తూ తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ పూర్వవైభవా నికి అంకిత భావంతో పని చేస్తానని నరేష్ ముదిరాజ్ స్పష్టం చేశారు.

## మేల్కోటి పార్కులో ఉగాది సంబరాలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విశ్వ వసునామ సంవత్సర ఉగాది వేడుకలను కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక మేల్కొటి పార్కులో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించి ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. పెద్దలను సత్కరించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులు మాట్లాడుతూ.. వర్షాలు సకాలంలో కురిసి ప్రజలు సిరి సంపదలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని భగవంతుని ప్రార్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూర దృష్టితో రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు. పేదల ప్రభుత్వంలో ప్రజలందరికీ మంచి జరుగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా మరోమారు డివిజన్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్, మిత్రులు, శ్రేయోభిలాషులు , వివిధ పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామసుధానగర్‌లో చలివేంద్రం ప్రారంభం






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని శ్రీరామసుధానగర్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సుధానగర్ కాలనీ వాసుల ఆలోచన ఎంతో బాగుందన్నారు. మండుతు న్న ఎండలతో ముందుగానే విచ్చేసిన వేసవి కాలంలో పెరిగిన నీటిఎద్దడితో పాదచారులు, వాహన దారులకు దాహార్తి తీర్చడానికి ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందన్నా రు. అదే విధంగా ఉగాది పండుగ రోజున ఈ చలివేంద్రం ప్రారంభోత్సవం చేసుకోవటం నిజంగా మంచి పరిణామమని ఈ సందర్భం గా నిర్వాహకులను ఆమె అభినందించారు. కాలనీ వాసులకే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందు బంధువులందరికీ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ తెలుగు వారి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అస లైన నూతన సంవత్సరం అంటే ఉగాది అని, ఇంగ్లీషు కాలమానం ప్రకారం జనవరి ఫస్ట్ రోజున తీసుకునే నిర్ణ యాలు ప్రతి ఒక్కరూ ఉగాది రోజు తీసుకో వాలని ఆమె సూచిం చారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అప్పారావు,కిరణ్ యాదవ్, మల్లేష్ యాదవ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు దోహదం
### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వేసవికాలంలో ప్రజలకు దాహం తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సాయినగర్, గౌతం నగర్ చౌరస్తాలలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖ ర్ రెడ్డి మాట్లాడుతూ..రోజు రోజుకు అధిక మవుతున్న ఎండలకు దాహార్తి పెరుగుతుం దని, దీంతో ప్రయాణికులు నానా ఇబ్బందు లు పడుతుంటారన్నారు. ఈ వేసవికాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్తగా గౌతంనగర్ డివిజన్ లో పలు చలివేంద్రాలు ఏర్పాటు చేసిన కార్పొరేటర్ సునీత రాముయాదవ్ ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నేత మేకల రాముయాదవ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయగణపతి ఆలయంలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు
### -ఉగాది,రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సునీత శేఖర్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ దంపతులు జవహర్ నగర్ లోని విజయ గణపతి ఆలయాన్ని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజకు హాజరైన కార్పొరేటర్ దంపతులను ఆలయ కమిటి నాయకులు శాలువాతో ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ దేవాలయ కమిటీ సభ్యులకు, మౌలాలి డివిజన్ ప్రజల కు ఉగాది, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్ష లు తెలిపారు.





## ఉగాది వేడుకలు..



శ్రీవిశ్వావసునామ ఉగాది వేడుకలు రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయి. తెలంగాణప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ,దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ,సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు అతిథులుగా హాజరయ్యారు. వేదాశీర్వచనం, భద్రాచలం శ్రీసీతారాములు వారి కళ్యాణం ఆహ్వానం పత్రాన్ని అందించారు. పంచాంగం ఆవిష్కరణ, పంచాంగ పఠనం కార్యక్రమాన్ని ఈ సందర్భంగా నిర్వహించారు. వేదపండితులకు, అర్చకులకు, ఆధ్యాత్మికవేత్తలకు సత్కారం జరిగింది. వసంతగీతం సంగీత విభావరి జరిగింది.
**-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

## నవజీవన్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

- నవజీవన్ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా
- అధ్యక్షుడు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్ కె రాజు పటేల్



బాలానగర్ మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్ కె రాజు పటేల్ ఎన్నికయ్యారు. ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా వారు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నవజీవన్ నగర్ కాలనీ అభివృద్ధి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్, కృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ విశ్వనాథన్ , కోశాధికారి దయానంద్, వైస్ ప్రెసిడెంట్, సురేష్ సింఘానియా, రవీందర్, అడ్వైజర్ సురేందర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి క్షేత్ర పంచాంగ ఆవిష్కరణ



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. విశ్వావసు నామ సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని స్వామివారికి ఉభయ దేవేరులకు అష్టోత్తర శత ఘటాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 108 కలశములలో సుగంధభరిత ద్రవ్యాలను నింపి స్వామి వారిని అభిషేకించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6.00 గంటలకు శ్రీ స్వామి వారు కల్పవృక్ష వాహనంలో ఆలయ తిరు మాడ వీధులలో ఊరేగారు. అనంతరం శ్రీ వారి వైభవోత్సవ మంటపంలో తెలంగాణ రాష్ట్ర ఆగమ సలహా మండలి సలహాదారులు శ్రీ సంపత్కుమార కృష్ణమాచార్యులచే ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. స్వర్ణగిరి క్షేత్ర పంచాంగాన్ని ఆవిష్కరించారు.. పై కార్యక్రమాలలో ఆలయ వ్యవస్థాపాక ధర్మకర్త శ్రీమాన్ మానేపల్లి రామారావు, మురళీకృష్ణ, గోపి కృష్ణ దంపతులు, కుటుంబ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఘనంగా గోలి ప్రణీతపింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు

## వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు





బీబీనగర్,మేజర్,న్యూస్ః మాజీ జెడ్పిటీసీ,స్త్రీశిశు సంక్షేమ స్థాయి సంఘం జిల్లా చైర్మన్ గోలి ప్రణీతపింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండలకేంద్రంలోని ఆమె నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఆమె అభిమానులు ఘనం గా నిర్వహించారు.గోలి ప్రణీతపింగల్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శాలువతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా మండలంలోని పడమటిసోమారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అల్వా రామాకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయంలో గోలి ప్రణీతపింగల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్,సామల ప్రవీన్ రెడ్డి,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,అధ్యక్షులు ఎండి మోయిన్,అజయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పిట్టల శ్రీనివాస్, బద్దం వాసుదేవ రెడ్డి,కొలను నిఖిల్ రెడ్డి,సోమ శివ కుమార్, ఉప్పలాంచి శ్రీకాంత్, దేశం విజయ్,జిట్ట జశ్వంత్ రెడ్డి, పడమటిసోమారం ఆలయ చైర్మన్ సందిగారి బస్వయ్య,భువనగిరి మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అల్వా మోహన్ రెడ్డి,మాజీ చైర్మన్ ఎర్రబోతు శ్రీనివాస్‌రావు,ఆలయ దర్మకర్తలు ఆలేటి బలరాం,ఆల్వా గోపాల్ రెడ్డి,శ్రీశైలం.వెంకటేష్,భాస్కర్ గౌడ్,సుజాత,గండు అంజయ్య,తంతరపల్లి ప్రదీప్ గౌడ్,వాటికి యాదిరెడ్డి,నడికుడి మల్లేష్,బుర్రి బిక్షపతి గౌడ్,అల్వా బలవంత రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు పీఏసీఎస్ చైర్మన్

# మెట్టు శ్రీనివాస్‌కి ఆహ్వాన పత్రిక అందజేసిన కమిటి సభ్యులు



బీబీనగర్,మేజర్,న్యూస్ః తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్బంగా ఏప్రిల్3న మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్ర హావిష్కరణ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డిని రావల్సిందిగా కోరుతూ ఆదివారం విగ్రహకమిటి సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహకమిటి చైర్మన్ సోము రమేష్ కురుమ,సలహాదారులు జాన సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి గూడె శ్రీశైలం కురుమ,మండల కురుమ సంఘం అధ్యక్షులు సోమ ముత్యాలు,తదితరులు పాల్గొన్నారు.

# వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏళ్ళ చంద్రశేఖర్ యాదవ్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరం రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలు చేకూర్చనున్నదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీరు, తాగునీరు, పచ్చని పంటలతో తెలంగాణలో నిత్య వసంతం నెలకొన్నదని తెలిపారు. ఉగాది పండగను నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, సోమనబోయిన రవికుమార్, లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ శ్రీ వన మైసమ్మ దేవాలయ

# ధ్వజ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు

## 2వ, 3వ తేదీల్లో భారీ ఏర్పాట్లు

## చైర్మన్ సిద్ధగోని కృష్ణగౌడ్





చింతపల్లి, మేజర్‌న్యూస్ : సాగర్ హైవే పై వన మైసమ్మ దేవాలయం పోలేపల్లి రాంనగర్ సమీపంలో ఉన్నది. 2వ, 3వ ధ్వజస్తంభ ప్రతిష్టాపన, హెూమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ సిద్ధగొని కృష్ణ గౌడ్, గ్రామ పెద్దలు, పోలేపల్లి రాంనగర్ గ్రామ ప్రజలు తెలిపారు. ఈ సంద ర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వన మైసవ ్మ దేవాలయం వందల సంవత్సరాల చరిత్ర ఉన్నదని, భక్తులకు నీటి వసతితో పాటు, భోజన సదుపాయం, శేడ్ల సదు పాయం కల్పించినట్లు ఆయన తెలిపారు. రోజు వందలాది మంది దర్శించుకుం టారని, ఆ అమ్మ దయవలన అందరు బాగుండాలని ఆయన అన్నారు. ఈ రెండు రోజుల పూజా కార్యక్రమాలు దాతల సహకారంతోని నిర్వహిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. పూజ కార్యక్రమాలకి స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ తో పాటు, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, పెద్దలు, ప్రజలు పాల్గొంటున్నట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు.

# పడమటి అన్విత రెడ్డికి సన్మానం



భువనగిరి, మేజర్‌న్యూస్ : పడమటి అన్విత రెడ్డి ఎవరెస్టు శిఖరం ఎక్కిన భునగిరి ముద్దు బిడ్డకి రోటరీ క్లబ్ అఫ్ భువనగిరి వారిచే ఉగాది సందర్బంగా ఘనంగా సన్మానం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమమును భువనగిరి పట్టణం లోని ఎస్.వి. హెూటల్ నందు నిర్వహించినారు. ఈ సన్మాన కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సభ్యులు పడమటి జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.